

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## అధికారుల్లో కోవర్టులు!

జీపీఎస్ గెజిట్ జారీపై విచారణకు ఆదేశం

2

## ఎర్రమట్టి దిబ్బల విధ్వంసంపై సీఎంఓ ఆగ్రహం

- తవ్వకాల నిలిపివేత
- నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌కు ఆదేశం

7

## ముగిసిన చంద్రబాబు ఢిల్లీ పర్యటన

### - అధికారిక నివాసంలో పూజలు



- వివరాలు 2 లో..



## ప్రజలకు భరోసా 'దర్బార్'!

17వ రోజు లోకేష్ ప్రజాదర్బార్‌కు విన్నపాల వెల్లువ

- సెంటుపట్టా కింద సేకరించిన భూమికి నష్టపరిహారం చెల్లించలేదు
- కుమారుడ్ని పొట్టనపెట్టుకున్న వారిని శిక్షించాలి
- నారా లోకేష్ ఎదుట బాధితుల ఆవేదన
- ఉద్యోగ భద్రత, తాగునీరు, పింఛన్లపై పలువురి వినతులు

- వివరాలు 3 లో..

## పొలిటికల్ పెన్‌కౌంటర్



అనుచిత ప్రవర్తనపై మీడియా మొత్తం విరుచుకుపడటంతో -మీడియా కులంపై రివర్స్‌గేర్‌కు దిగారు ఎంపీ విజయసాయి. అసలు ప్రశ్నకు సమాధానం చెప్పకుండా.. 'ఎక్స్' వేదికగా మీడియాపై మళ్లీ విషమేగక్కారు. తాను చెప్పేది చేదుగావున్నా, సత్యాన్నే మాట్లాడతానంటూ టాగ్‌లైన్ ఇవ్వడం ఆయన మిస్టీరియస్ ప్రవర్తనకు అద్దం పడుతుంది.

అతని మాట అతని చేష్ట
అతని స్థాయి చెబుతుంది!
రాసలీల బాకాలూద..
వేణుంబాక సిగ్గేంది!!

'ఏ' ప్రశ్నకు బదులేదని
అడుగుతోంది రాష్ట్రం!
ఎటూ పాలుపోని ఏ2
సర్కారుపై గక్కె విషం!!

సత్యాన్నే చెప్పునంట
అసత్యాల కసాయి!
నమ్మువరకు వదలడంట
వైకాపా.. విజయసాయి!!

వైకాపా నేతలంటె
'బూతు' ప్రేమికులె-గదా..!
అంతకంటె గొప్పమాట
వారినుంచి రాదు కదా!!

-మహాదేవ

## కష్టాల్లో ఉన్న ప్రజలకు ఆపన్నహస్తం లోకేష్!

- మీ కమిట్‌మెంట్‌కు హ్యాట్సాఫ్ అంటూ నెటిజన్ల ప్రశంసలు
- మంత్రి లోకేష్ చొరవతో గల్ఫ్ బాధితుడు శివ కథ సుఖాంతం



5 లో

## టీడీపీ కార్యాలయానికి తరలివచ్చిన అర్జీదారులు

- ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి సవిత
- వైసీపీ నేతల భూకబ్జాలపైనే ఎక్కువగా ఫిర్యాదులు
- పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారు
- మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని వెల్లడి

- వివరాలు 7 లో..



కర్ణాటక కొత్త చట్టంపై నాస్కామ్‌లో కలవరం

## ఏపీకి రండి.. నారా లోకేష్ వెల్కం!

- ప్రైవేటు సంస్థల్లో స్థానికులకు రిజర్వేషన్లు
- మేనేజ్‌మెంట్ కేటగిరీలో 50, సీ,డీ కేటగిరీ ఉద్యోగాల్లో 75 శాతం
- కొత్తబిల్లు ఆమోదించిన కర్ణాటక మంత్రివర్గం
- సాఫ్ట్‌వేర్ కంపెనీలు తరలిపోతాయని నాస్కామ్ ఆందోళన
- వెంటనే స్పందించిన రాష్ట్ర ఐటీ మంత్రి లోకేష్
- విశాఖకు రావాలని ఆహ్వానం

4 లో



గత ప్రభుత్వంలో

## అవినీతితోనే ఫ్యాక్టరీలలో ప్రమాదాలు

- సేఫ్టీ ఆడిట్‌ను థర్డ్ పార్టీకి ఇచ్చి లంచాలు దోచుకున్నారు
- దీనిపై సాంకేతిక నిపుణులతో సమీక్ష చేయిస్తాం
- వైసీపీకి కొమ్ముకాసిన అధికారులు మారాలి.. ఇకపై ఆటలు సాగవు
- ఎక్కడ రూల్స్ అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటాం
- దోపిడీ చేసి అబద్ధాలతో ప్రెస్‌మీట్‌లు పెడితే ప్రజలు నమ్మరు
- కార్మిక, కర్మాగార, బాయిలర్స్, వైద్య బీమా సేవల మంత్రి వాసంశెట్టి

8



రాష్ట్ర వ్యాప్తంగా

## రైతు బజార్ల అభివృద్ధికి చర్యలు

- రైతులకు, వినియోగదారులకు ప్రయోజనం
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

7

గత ప్రభుత్వ నిర్వాకంతో

## పునాదుల్లోనే వైద్య కళాశాలలు

- ఎన్‌హెచ్ఎం కింద ఏపీకి ప్రత్యేకంగా రూ.1000 కోట్లు ఇవ్వాలి
- ఖాళీ ఖజానా ఇచ్చారు కాబట్టే అప్పులు
- గత ప్రభుత్వ విధ్వంసాన్ని సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిలో పెడతాం
- ఢిల్లీలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్

4

# ముగిసిన చంద్రబాబు ఢిల్లీ పర్యటన

## - అధికారిక నివాసంలో పూజలు





ఢిల్లీ: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన ముగిసింది. మంగళవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు రాత్రి కేంద్ర హెూమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. బుధవారం ఉదయం సీఎం అధికారిక నివాసం(1,జన్‌పథ్)లో పూజలు నిర్వహించి,గృహ ప్రవేశం చేశారు. అనంతరం విజయవాడకు చంద్రబాబు తిరుగు ప్రయాణమయ్యారు. అమిత్ షాతో మంగళవారం రాత్రి 9.30 గంటల నుంచి 10.30వరకు జరిగిన భేటీలో ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఆర్థిక విధ్వంసానికి గురైందని వెల్లడించారు. అస్తవ్యస్థ నిర్వహణ, అవినీతి కారణంగా ఏపీ ఆర్థికవ్యవస్థ గాడితప్పిందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించేందుకు కేంద్రం,రాష్ట్రం అనుసరించాల్సిన ప్రణాళిక సహా అనేక అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి తమ ప్రభుత్వ ప్రాథమ్యాలు, ప్రాధాన్యాలను షా దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించి పొందుపరచాల్సిన అంశాలతో పాటు తక్షణం అవసరమైన నిధులు, మంజూరు చేయాల్సిన ప్రాజెక్టుల గురించి ప్రస్తావించారు. రాష్ట్ర దుర్భర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వ నిర్ణయాలతో పరిస్థితులు ఎంత దిగజారాయో వివరించారు. జగన్ పాలనలో ఆర్థిక అసమర్థత, ఆర్థిక నిర్వహణలో తీవ్ర వైఫల్యం, విచ్చలవిడి అవినీతి వల్ల రాష్ట్రానికి ఎనలేని నష్టం జరిగిందని అమిత్ షాకు చెప్పినట్లు ఆ తర్వాత చంద్రబాబు ఎక్స్‌లో తెలిపారు. ఎన్డీయేకి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టేందుకు, ఆర్థిక వ్యవస్థ తిరిగి కోలుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర ప్రణాళికను రూపొందిస్తాయని చెప్పారు. 2019-24 మధ్య అలవిమాలిన విధంగా పెరిగిపోయిన రుణాలు, తద్వారా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అదుపు తప్పడంపై తాను నాలుగు శ్వేతపత్రాలను విడుదల చేశానని తెలిపారు.

అనంతరం కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు టీడీపీ ఎంపీలతో చర్చించారు. కాగా.. జన్‌పథ్ నివాసంలో చంద్రబాబును బీజేపీ ఎంపీ సీఎం రమేష్ కలిశారు. అనంతరం చంద్రబాబు తన పర్యటన ముగించుకుని విజయవాడకు బయలుదేరారు.



### విమానంలో ప్రయాణికుడికి అస్వస్థత

## భువనేశ్వరి చొరవతో సకాలంలో వైద్యం

తిరుపతి: హైదరాబాద్ నుంచి తిరుపతి వస్తున్న విమానంలో ఓ ప్రయాణికుడు అస్వస్థతకు గురికాగా, అదే విమానంలో ప్రయాణిస్తున్న సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చొరవతో ఆప్రయాణికుడికి సకాలంలో వైద్య సేవలు అందాయి. బుధవారం హైదరాబాద్ నుండి విమానంలో తిరుపతి వస్తున్న శశిధర్ అనే ప్రయాణికుడు శ్వాస తీసుకోవడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. శశిధర్ ప్రయాణిస్తున్న విమానంలోనే నారా భువనేశ్వరి కూడా ఉన్నారు. ఓ ప్రయాణికుడు అస్వస్థతకు గురైన విషయాన్ని ఆమె ఏపీ ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎంవో సిబ్బంది విమానాశ్రయ అధికారులను అప్రమత్తం చేశారు. దాంతో తిరుపతి ఎయిర్ పోర్టులో విమానం వద్దకే డాక్టర్లను, అంబులెన్స్‌ను తీసుకొచ్చారు. డాక్టర్లు సకాలంలో చికిత్స అందించడంతో ప్రయాణికుడు శశిధర్ కోలుకున్నాడు.

### నరసాపురం ఎంపీడీఓ అదృశ్యంపై

## విచారణ చేపట్టండి

- ఫెర్రీ బకాయిల వివరాలు అందించండి
- అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశం



విజయవాడ: నరసాపురం ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎమ్. వెంకటరమణారావు అదృశ్యం, అందుకు దారి తీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అదృశ్యమైన అధికారి ఆచూకీ కనిపెట్టే చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. వెంకట రమణారావు రాసిన లేఖ, అందులోని వివరాల గురించి ఆరా తీశారు. నరసాపురం ఫెర్రీ కాంట్రాక్టర్ బకాయిలు అంశాన్ని లేఖలో ప్రస్తావించిన విషయాన్ని ఉప ముఖమంత్రి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. ఫెర్రీ బకాయిలు, ఈ విధంగా బకాయిలు పెడుతున్నవారి వివరాలను తక్షణమే అందించాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఒక అధికారి అదృశ్యమయ్యే పరిస్థితికి కారకులైన వారిపై చట్ట ప్రకారం చర్యలకు ఉపక్రమించాలని ఆదేశించారు.

# అధికారుల్లో కోవర్టులు!

### జీపీఎస్ గెజిట్ జారీపై విచారణకు సీఎంఓ ఆదేశం

### - బిజినెస్ రూల్స్ ఉల్లంఘించినట్లు నిర్ధారణ

అమరావతి: ప్రభుత్వ ఉద్యోగుల్లో ఆందోళనకు కారణమైన గ్యారంటీడ్ పెన్షన్ స్కీమ్ (జీపీఎస్) గెజిట్ జారీ కావడంపై విచారణకు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) ఆదేశించింది. ప్రభుత్వ అనుమతి లేకుండా జీపీఎస్ జీవో, గెజిట్ విడుదలపై సీఎం చంద్రబాబు ఆదేశాలతో విచారణ ప్రారంభించారు. గత వైసీపీ సర్కార్ తీసుకున్న నిర్ణయాలపై కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు జీవోలు, గెజిట్ ప్రకటనలు కూడా వస్తున్నాయి. దీంతో అధికారుల్లోనే కోవర్టులున్నారనే విషయంలో స్పష్టత వచ్చింది. బిజినెస్ రూల్స్ ఉల్లంఘించి మరీ.. వారు జీవోలు, గెజిట్లు ఇస్తున్నారని తేలింది. ఇటీవల ఉద్యోగుల జీపీఎస్‌కు సంబంధించిన జీవోను గెజిట్ రూపంలో ప్రకటించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం రోజున సైలెంట్‌గా జీవో జారీ చేసేశారు. నెల రోజుల తర్వాత అంతే నిశ్శబ్దంగా గెజిట్ ప్రకటన వచ్చేసింది. పాత తేదీ నుండి అమల్లోకి వచ్చినట్లుగా కొత్త ప్రభుత్వంలో జీవో రావడంతో ఉద్యోగుల్లో కలకలం రేగింది. పలు ఉద్యోగ సంఘాలు దీనిని వ్యతిరేకించాయి. అయితే ఇది రొటీన్‌గా జరిగిపోయిందని, ఇందులో ఎలాంటి కుట్రా లేదని ఆర్థిక శాఖ అధికారులు వివరణ ఇచ్చారు. జీపీఎస్ జీవో, గెజిట్ అమలును నిలిపివేస్తున్నట్లు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించటంతో ఉద్యోగులు చల్లబడ్డారు. అసలు ఈ జీవో విడుదలకు ఎవరు అనుమతి ఇచ్చారు అని ఆరా తీస్తే ఎవరూ అనుమతి ఇవ్వలేదు. గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తాజాగా ఉద్యోగులే సొంత నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడయింది.

జీపీఎస్ జీవో, గెజిట్ నిలిపివేయాలని స్పష్టం చేసిన ప్రభుత్వం దీనిపై విచారణకు ఆదేశించింది. ఆర్థిక, న్యాయ శాఖల్లో పని చేసే వాళ్లల్లో ఎవరు దీనికి కారకులనే దానిపై విచారణ జరుగుతోంది. ఆర్థికశాఖ డిప్యూటీ సెక్రటరీ శాంతి కుమారి, న్యాయ శాఖలో సెక్షన్ ఆఫీసర్ హరిప్రసాద్‌రెడ్డి పాత్రపై వివరాలు సేకరిస్తున్నారు. ఇద్దరు అధికారుల గత చరిత్రపై ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు. అధికారులిద్దరూ బిజినెస్ రూల్స్ పాటించారా? లేదా? అనే కోణంలో విచారించగా... బిజినెస్ రూల్స్ ఉల్లంఘన జరిగినట్టు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. గత ప్రభుత్వం చివరి ఆరు నెలల్లో తీసుకున్న అమలు కాని నిర్ణయాల ఫైళ్లను కొత్త ప్రభుత్వం ముందు ఉంచాలని నిబంధనలు చెబుతున్నాయి. అమల్లో లేని పాత ప్రభుత్వ నిర్ణయాల అమలుకు కొత్త ప్రభుత్వ అనుమతి తప్పనిసరని బిజినెస్ రూల్స్‌లో ఉంది.

చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన రోజునే జీవో రావటం, సరిగ్గా నెల రోజుల తర్వాత గెజిట్ అప్‌లోడ్ చేయడం వెనుక కుట్ర కోణం ఉందనే అనుమానాలు కలుగుతున్నాయి. వివిధ శాఖల్లో, మంత్రులు, అధికారుల పేషీల్లో ఇంకా ఎవరైనా కోవర్టులున్నారా అనే కోణంలో ప్రభుత్వం ఆరా తీస్తోంది.



# ప్రజలకు భరోసా 'దర్బార్'!

## 17వ రోజు లోకేష్ ప్రజాదర్బార్‌కు విన్నపాల వెల్లువ



- సెంటుపట్టా కింద సేకరించిన భూమికి నష్టపరిహారం చెల్లించలేదు
- కుమారుడ్ని పొట్టనపెట్టుకున్న వారిని శిక్షించాలి
- నారా లోకేష్ ఎదుట బాధితుల ఆవేదన
- ఉద్యోగ భద్రత, తాగునీరు, పించన్లపై పలువురి వినతులు

అమరావతి(చైతన్యరథం): గత ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న సమస్యలు, పడుతున్న బాధలకు పరిష్కారం లభించక ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడ్డారు. సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చిన వారికి తాడేపల్లి ప్యాలస్ తలుపులు తెరుచుకోకపోవడంతో దిగాలుగా వెనుదిరిగాల్సిన పరిస్థితి ఉండేది. ఎన్నికల్లో ఘన విజయం సాధించి ప్రజా ప్రభుత్వం కొలువు దీరడంతో తమ సమస్యలకు, కష్టాలకు పరిష్కారం లభిస్తుందనే విశ్వాసంతో మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్'కు పెద్దఎత్తున తరలి వస్తున్నారు. ఉండవల్లిలోని నివాసంలో 17వ రోజు "ప్రజాదర్బార్"కు విన్నపాలు వెల్లువెత్తాయి. ప్రతి ఒక్కరి సమస్యను వింటున్న యువనేత పరిష్కారానికి కృషి చేస్తుండటంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో పరిష్కారం కాని సమస్యలకు 'ప్రజా దర్బార్' ద్వారా భరోసా లభిస్తుండటంతో ఆనందంగా తిరిగి వెళ్తున్నారు. యువనేతకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

### నష్టపరిహారం చెల్లించలేదు

గత ప్రభుత్వంలో సెంటుపట్టా కింద సేకరించిన తమ అసైన్డ్ భూములకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని, పరిహారం ఇప్పించి ఆదుకోవాలని ఏలూరు జిల్లా శనివారపుపేటకు చెందిన రైతులు.. నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి పరిహారం వచ్చినప్పటికీ మాజీ మంత్రి ఆళ్ల నాని అండతో సిబ్బంది అన్యాయం చేశారని యువనేత ఎదుట వాపోయారు. పరిశీలించి తగిన చర్యలు తీసు కుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ మినీ గురుకులాల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింప జేయాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు. ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఐటీ మేనేజర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఏఈలు, డీఈవోలు, ఆఫీసు సబార్డినేట్స్‌కు కాంట్రాక్ట్ పద్ధతి వర్తింపజేయాలని సిబ్బంది కోరారు. గ్రామ సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌గా పనిచేస్తున్న తమకు విపరీతమైన పనిభారం పెరిగి ఇబ్బందులు పడుతున్నామని, తగిన న్యాయం చేయాలని సెక్రటేరియట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న ఎంటీటీ, ఎమ్ఎల్‌ఈలకు ఉద్యోగ భద్రత, కనీసం వేతనం కల్పించాలని ఆదివాసీ మాతృభాష ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి చేసింది. పరిశీలించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

### ప్రేమ వివాహం చేసుకున్న కుమారుడిని హతమార్చారు

ప్రేమ వివాహం చేసుకున్న తమ కుమారుడిని గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకుల అండతో యువతి కుటుంబ సభ్యులు కిరాతకంగా హతమార్చారని, తగిన న్యాయం చేయాలని మంగళగిరి మండలం నవులూరికి చెందిన సత్తెనపల్లి రామాంజనేయులు.. మంత్రి లోకేష్‌ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్‌గా పనిచేస్తున్న తన కుమారుడు సత్తెనపల్లి సీతా రామాంజనేయులు, పాకనాటి స్వాతి ప్రేమ వివాహం చేసుకున్నారు..అది ఇష్టంలేని యువతి తండ్రి పాకనాటి శ్రీనివాసరెడ్డి, వారి కుటుంబ సభ్యుల సాయంతో కిరాతకంగా హత్య చేశారు.. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను విన్న మంత్రి లోకేష్.. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

### తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

మంగళగిరి పట్టణం ఇప్పటం రోడ్డులోని గల్లా జయదేవ్ కాలనీ వాసులు మంత్రి నారా లోకేష్ ను కలిసి తమ సమస్యలు విన్నవించారు. కాలనీలో 80 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, తాగునీరు సక్రమంగా అందడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించడంతో పాటు అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్.. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

యువనేత భరోసాతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారం లేని తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని చినకాకానికి చెందిన ఎస్.పద్మజ కోరారు. అంధుడినైన తనకు దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని మంగళగిరి రత్నాల చెరువుకు చెందిన కె.వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన గంటి శ్రీనివాసరావు కోరారు. నూతన పెన్షన్లు మంజూరుతో పాటు గత ప్రభుత్వం తొలగించిన రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతు,దివ్యాంగ పెన్షన్లు పునరుద్ధరించాలని మంగళగిరి నియోజకవర్గానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని యువనేత భరోసా ఇచ్చారు.





















చైతన్యరథం



## టీడీపీ సాధికార శిక్షణతో ముగ్గురికి గల్ఫ్‌లో ఉద్యోగాలు

**నియామకపత్రాలు అందజేసిన మంత్రి సవిత**

మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశం ఎంపవర్ మెంట్ సెంటర్‌లో శిక్షణ పొందిన ముగ్గురు విద్యార్థులు గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు పొందారు. ఉద్యోగాలు పొందిన వారిలో ఈపూరి హరీష్‌బాబు(గుంటూరు), షేక్ వలి (బాపట్ల), చింతా హరినాథ్(యలమంచిలి) ఉన్నారు. వీరంతా ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచితంగా శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత బుధవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాల యంలో నియామక పత్రాలు అందచేసి వారిని అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేరు నిలబెట్టేలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బ్రాహ్మణ సాధికారిత విభాగం స్టేట్ కో ఆర్డినేటర్ కె.బుచ్చిరాంప్రసాద్, బీసీ వేల్ఫేర్ విభాగం కో ఆర్డినేటర్ వి.గురుమూర్తి, టీడీపీ ఎంపవర్‌మెంట్ సెంటర్‌ట్రైనింగ్ కో ఆర్డినేటర్ యామిని, ట్రైనర్లు వి.భాను, అధికారి ఉమామహేశ్వరి, ప్రతినిధులు డి.వి.రావు, డొమ్నిక్ పాల్గొన్నారు.



# కర్ణాటక కొత్త చట్టంపై నాస్కామ్‌లో కలవరం

# ఏపీకి రండి.. నారా లోకేష్ వెల్కం!

- ప్రైవేటు సంస్థల్లో స్థానికులకు రిజర్వేషన్లు
- మేనేజ్‌మెంట్ కేటగిరీలో 50, సీ,డీ కేటగిరీ ఉద్యోగాల్లో 75 శాతం
- కొత్తబిల్లు ఆమోదించిన కర్ణాటక మంత్రివర్గం
- సాఫ్ట్‌వేర్ కంపెనీలు తరలిపోతాయని నాస్కామ్ ఆందోళన
- వెంటనే స్పందించిన మంత్రి లోకేష్
- విశాఖకు రావాలని ఆహ్వానం

అమరావతి(చైతన్యరథం): ప్రైవేటు సంస్థల ఉద్యోగాల్లో స్థానికులకు రిజర్వేషన్ కల్పించాలన్న బిల్లుకు కర్ణాటక మంత్రివర్గం ఆమోదం తెలపడంపై నాస్కామ్ (నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్) తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇలాంటి రిజర్వేషన్ల వల్ల కంపెనీల్లో నిపుణులైన ఉద్యోగుల కొరత ఏర్పడతుందని ఆందోళన వ్యక్తం చేసింది. స్థానికులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ వల్ల ప్రతిభావంతులైన ఉద్యోగులు లేక పనితీరు కుంటుపడుతుందని, తద్వారా సాఫ్ట్ వేర్ కంపెనీలు తరలిపోయే ప్రమాదం ఉందని నాస్కామ్ స్పష్టం చేసింది. ఈ పరిస్థితిని ఏపీకి అనుకూలంగా మలచుకునేలా ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించారు. నాస్కామ్‌కు స్వాగతం పలికేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని లోకేష్ ట్వీట్ చేశారు. కర్ణాటక ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024- పారిశ్రామిక బిల్లుపై నాస్కామ్ అసంతృప్తిని అర్థం చేసుకున్నామని లోకేష్ పేర్కొన్నారు. ఏపీలో ఐటీ సేవలు, ఏఐ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్ క్లస్టర్‌కి వ్యాపారాలను విస్తరించుకోవచ్చన్నారు. విశాఖలో ఏఐ, డేటా సెంటర్ ఏర్పాటుకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. తమ వ్యాపారాలను ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేసుకోవచ్చని ఆహ్వానించారు. ఏపీలో పెట్టుబడులకు అత్యుత్తమ సౌకర్యాలు, నిరంతర విద్యుత్, మౌలిక సదుపాయాలు ప్రభుత్వం తరఫున ఎలాంటి ఆంక్షలు లేని విధంగా కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నాస్కామ్ సంస్థలకు నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులను అందిస్తామని లోకేష్ తెలిపారు. ఐటీ రంగంలోనే అత్యుత్తమ స్థాయి సౌకర్యాలను మీకు కల్పిస్తామని ఈ సందర్భంగా మాటిస్తున్నాను. మీ ఐటీ వ్యాపారాలకు స్వాగతం పలికేందుకు ఏపీ సిద్ధంగా ఉంది. దయచేసి మమ్మల్ని సంప్రదించండి అంటూ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

కర్ణాటక కేబినెట్ ఓ కొత్త చట్టాన్ని ఆమోదించింది. దాని ప్రకారం ప్రైవేటు సంస్థలు హై స్కిల్డ్ ఉద్యోగాల్లో అయినా సరే.. 50 శాతం మందిని కర్ణాటక వాసులనే తీసుకోవాల్సి ఉంటుంది. ప్రైవేటు సంస్థలో నాన్ మేనేజ్‌మెంట్ (సీ,డీ) కేటగిరీలో 75 శాతం, మేనేజ్‌మెంట్ కేటగిరీలో 50 శాతం ఉద్యోగాలను కర్నాటక ప్రభుత్వం గుర్తించిన స్థానికులకే ఇవ్వాల్సి ఉంటుంది. దీనిపై అసెంబ్లీలో బిల్లు తెచ్చి ఆమోదించడానికి సర్వం సిద్ధమయింది. సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీకి పుట్టినిల్లుగా ఉన్న బెంగళూరులో ఇలాంటి నిబంధన పెడితే.. ఇక మీదట ఒక్క కంపెనీ కూడా రాదు కదా.. ఉన్న కంపెనీలు కూడా వెళ్లిపోయే పరిస్థితి వస్తుంది. అసలు సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీపై ఇలాంటి ఆంక్షలు పెడితే కష్టమని తేల్చి చెబుతూ.. కర్ణాటక ప్రభుత్వానికి సాఫ్ట్‌వేర్ కంపెనీల సంఘం నాస్కాం ఓ లేఖ రాసింది.

ఈ నిర్ణయంపై పునరాలోచన చేయాలని కోరింది. కర్ణాటక స్టేట్ ఎంప్లాయిమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్, ఫ్యాక్టరీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ బిల్ 2024 మంత్రి వర్గం ఆమోదం పొందడం తీవ్ర అసంతృప్తికి గురిచేసిందని తెలిపింది. అందులో ఉన్న నిబంధనలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోన్న వేళ తాజా బిల్లులోని నిబంధనలతో అవి వెనక్కి వెళ్లే ప్రమాదం ఉంది. అందుకే, బిల్లును ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. తీవ్ర పోటీతత్వం నెలకొన్న నేటి తరుణంలో ఆంక్షలు విధిస్తే.. నైపుణ్యం కలిగిన అభ్యర్థుల కొరత ఏర్పడి, సంస్థలు వేరే చోటుకి తరలిపోవచ్చు అని నాస్కామ్ పేర్కొంది.

ఇదే అంశంపై ప్రైవేటు రంగ నిపుణులు, సంస్థల నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇలాంటి నిర్ణయాలతో కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోతాయని, పెట్టుబడులు ఆగిపోతాయని ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ హెచ్చరించారు. సాంకేతిక రంగంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని, దానిని ప్రభావితం చేసే బిల్లుని అనుమతించకూడదని బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా సూచించారు. నైపుణ్యమున్న సిబ్బంది నియామకాల విషయంలో మినహాయింపులు ఉండాలన్నారు.

ఈపరిస్థితిని అనుకూలంగా మలుచుకునేందుకు వెంటనే నారా లోకేష్ స్పందించారు. ఐటీ కంపెనీలకు విశాఖ ఆహ్వానం పలుకుతోందన్నారు. బ్యూటిఫుల్ సిటీగా ఇప్పటికే విశాఖకు దేశవ్యాప్త గుర్తింపు ఉంది. ఇప్పుడు లోకేష్ చొరవతో ఐటీ కంపెనీల దృష్టి పడితే సాగర నగరం దశ తిరిగినట్లే.

### వెనక్కి తగ్గిన కర్ణాటక

ఇలాఉంటే తీవ్ర విమర్శల నేపథ్యంలో ప్రైవేటు సంస్థల్లో కన్నడిగులకు రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కర్ణాటక ప్రభుత్వం వెనకడుగు వేసింది. పరిశ్రమ వర్గాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో బిల్లును తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. దీనిపై రానున్న రోజుల్లో సమీక్షించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు బుధవారం రాత్రి పొద్దు పోయాక వెల్లడించాయి. ప్రైవేటు సంస్థల్లో కోటా అంశం తీవ్ర చర్చనీయాంశమైన నేపథ్యంలో ఆ బిల్లును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తాజా ప్రకటన వెలువడింది.

# గత ప్రభుత్వ నిర్వాకంతో పునాదుల్లోనే వైద్య కళాశాలలు

- ఎన్‌హెచ్‌ఎం కింద ఏపీకి ప్రత్యేకంగా రూ.1000 కోట్లు ఇవ్వాలి
- ఖాళీ ఖజానా ఇచ్చారు కాబట్టే అప్పులు
- గత ప్రభుత్వ విధ్వంసాన్ని సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిలో పెడతాం
- ఢిల్లీలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్



ఢిల్లీ: నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) కింద ప్రత్యేకంగా రాష్ట్రానికి రూ.వెయ్యి కోట్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. మంత్రి సత్యకుమార్ బుధవారం ఢిల్లీలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిశారు. అనంతరం సత్యకుమార్ మీడియాతో మాట్లాడుతూ ఏపీలో రాజకీయ పరిస్థితుల గురించి జేపీ నడ్డాతో చర్చించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సంసిద్ధత గురించి చర్చించామని అన్నారు. నెల రోజుల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై కేంద్ర మంత్రులు అడిగి తెలుసుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ సామాజిక పింఛన్ల పెంపు, ఉచిత ఇసుక విధానం, అన్న క్యాంటీన్లు, స్కిల్ సెన్సస్ తదితర కార్యక్రమాలపై కేంద్ర మంత్రులకు వివరించానని సత్యకుమార్ తెలిపారు. వైసీపీ అరాచక పాలన కారణంగా ఏపీ అన్ని రకాలుగా వెనుకబడిందన్నారు. తాము సంపద సృష్టిస్తున్నామని.. అందుకే అమరావతి చుట్టూ రహదారుల నిర్మాణం వేగంగా చేపడుతున్నామని వివరించారు. సంపద సృష్టికి కొంత సమయం పడుతుందన్నారు. ఖాళీ ఖజానా అప్పగించారు కాబట్టే తప్పని పరిస్థితుల్లో పింఛన్లు, జీతాల కోసం కొంత మేర అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లుగా రాష్ట్రంలో ఆరోగ్య విభాగాన్ని భ్రష్టుపట్టించిన విధానాన్ని కూడా వివరించానని చెప్పారు. నిధులు ఇవ్వకుండా మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టటంతో అవి అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. కొత్తగా జిల్లాలు ఏర్పడ్డ నేపథ్యంలో ఆ ప్రకారం ఎన్‌హెచ్‌ఎం నిధులు మంజూరు చేయాలి. గ్రామీణ ఆరోగ్య మందిర్‌ల నిర్మాణానికి కేంద్రం సహకరించాలి. ఆరోగ్య మందిర్లలో సిబ్బందికి జీతాలు చెల్లించడం కోసం రూ. 1,000 కోట్లు అందించాలని కేంద్రాన్ని కోరినట్లు సత్యకుమార్ తెలిపారు.

### విశాఖ మెట్రోపై వైసీపీ దొంగమాటలు

వైసీపీ అరాచక పాలన కారణంగా ఏపీ అన్ని రకాలుగా వెనుకబడింది. ఈ పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ వచ్చిన ప్రతిసారీ రాష్ట్రానికి ఏదో ఒకటి సాధించుకుని వెళ్తున్నారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు సామాన్య విషయం కాదు. బీపీసీఎల్ రిఫైనరీ, విశాఖ మెట్రో రైల్ ఇలా చాలా విభజన హామీలను సాధించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. గత ప్రభుత్వం అమరావతిని విధ్వంసం చేసింది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్ వచ్చి ఉంటే ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారిపోయేవి. విశాఖపట్నం మెట్రో విషయంలో డీపీఆర్ సవరించి పంపించమంటే గత ప్రభుత్వం ఇవ్వలేదు. ఇప్పుడు దానిపై దొంగ మాటలు చెబుతున్నారన్నారు. విశాఖను పాలనా రాజధాని అన్నారు తప్ప చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం, రాజకీయ వివక్ష లేకుండా ప్రభుత్వ ఫలాలు అందరికీ అందడం కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

### సీజనల్ వ్యాధులపై ముందు జాగ్రత్తలు తీసుకోలేదు

స్టాండర్డ్ ప్రొటోకాల్ ప్రకారం సీజనల్ వ్యాధుల గురించి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులపై ముందు జాగ్రత్తల విషయంలో గత ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. ఏప్రిల్ నెల నుంచే ఈ ఏర్పాట్లు చేయాలి. మేం అధికారంలోకి వచ్చింది జూన్ నెలలో. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేదు. మేము అధికారంలోకి వచ్చాక ఉదాసీనత లేకుండా పనిచేస్తున్నాం. రాజకీయాల్లో విమర్శలు అవసరమే. అయితే అవి నిర్మాణాత్మకంగా ఉండాలి. గతంలో విమర్శలు చేస్తే ఎలా కేసులు పెట్టారు? ఎలా వేధించారు? మీ అరాచకాల కారణంగానే ప్రజలు ఇలాంటి తీర్పునిచ్చారు. ప్రజాతీర్పుపై ఆత్మవిమర్శ చేసుకోకుండా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు. అధికారం కోల్పోయి నెల కూడా కాకముందే వైసీపీ నేతలు కుట్రపూరితంగా విమర్శలు చేస్తున్నారని సత్యకుమార్ మండిపడ్డారు.

### అనారోగ్యశాఖగా మార్చారు

ఆరోగ్యశాఖను అనారోగ్య శాఖగా మార్చేలా ఐదేళ్లలో విధ్వంసం జరిగింది. అధ్యయనం చేయకుండా అడ్డగోలుగా మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారు. వాటికి నిధులు ఇవ్వలేదు. చాలావాటికి కేంద్రం వివిధ స్కీములు ద్వారా, నాబార్డ్ ద్వారా నిధులు అందజేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందించాల్సింది ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసీ) నిబంధనలను పరిగణలోకి తీసుకోకుండా పునాదులు వేసి వదిలేశారు.

సీఎం సొంత నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ నిర్మాణం మాత్రమే పూర్తయింది. హాస్టల్ పూర్తికాలేదు. రూ.9వేల కోట్లు ఉంటే తప్ప మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తి కావు. వీటిని కట్టిన కాంట్రాక్టర్లు బిల్లుల కోసం ప్రభుత్వం చుట్టూ తిరిగే పరిస్థితి ఉంది. కొత్త మెడికల్ కాలేజీల్లో ఉన్న లోటు పాట్ల కారణంగా ఎన్ఎంసీ అనుమతులు ఇవ్వలేదు. ప్రైవేట్ భాగస్వామ్యం లేదా పీపీపీ మోడల్.. ఇలా చాలా రకాల ఆప్షన్ల ద్వారా కొత్త మెడికల్ కాలేజీలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. అన్ని వ్యవస్థల్లో చాలా రకాలుగా విధ్వంసం చేశారని మంత్రి సత్యకుమార్ దుయ్యబట్టారు.

### దార్శనిక నాయకత్వం ఉంది

ప్రస్తుతం రాష్ట్రంలో దార్శనికత కలిగిన నాయకత్వం ఉంది. గతంలో జరిగిన విధ్వంసాన్ని సరిదిద్ది గాడిలో పెట్టగలం అని నమ్ముతున్నాం. మెడికల్ ఇన్సూరెన్స్‌ను హైబ్రీడ్ మోడల్లో ప్రజలకు రూ. 25 లక్షల మేర లబ్ధి పొందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ, మెడికల్ ఇన్సూరెన్సులను కలిపి పనిచేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. కేన్సర్‌కి సంబంధించి మరికొన్ని కేంద్రాలు మంజూరు చేయాలని కోరాను. ప్రజలందరికీ కేన్సర్ స్క్రీనింగ్ జరపడం కోసం ఉద్దేశించిన ఫైల్‌పై మొదటి సంతకం చేశా. కేన్సర్‌ను ముందే గుర్తిస్తే ప్రభుత్వంపై చికిత్స భారం కూడా తగ్గుతుందని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

చైతన్యరథం

## త్యాగనిరతికి చిహ్నం మొహర్రం: లోకేష్

అమరావతి: మొహర్రం పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగనిరతికి చిహ్నం మొహర్రం అన్నారు. న్యాయం, ధర్మం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం 'కర్బాలా' మైదానంలో ప్రాణాలను పణంగా పెట్టిన వీరులను స్మరించుకుందామని ఒక ప్రకటనలో లోకేష్ పేర్కొన్నారు.

## లోకేష్ తొలి ఏకాదశి శుభాకాంక్షలు

అమరావతి: హిందువుల తొలి పండుగగా ఖ్యాతికెక్కిన తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఆషాఢ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి, పేలాల పండుగ, శయన ఏకాదశి అని కూడా అంటారన్నారు. శ్రీ మహా విష్ణువు కృపతో ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నానని ఒక ప్రకటనలో లోకేష్ పేర్కొన్నారు.

## అసెంబ్లీ గేటు-2 తెరిపించిన స్పీకర్ అయ్యన్న



అమరావతి(చైతన్యరథం): అమరావతి రైతుల కష్టాలు వినపడకూడదని ఒక నియంత కట్టించిన అడ్డుగోడను స్పీకర్ అయ్యన్న పాత్రుడు తొలగించారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి రైతులు తమకి జరిగిన అన్యాయానికి ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు, ఆందోళనలు చేస్తున్న సమయంలో రైతులు అసెంబ్లీ ఆవరణలోకి రాకుండా ముందు జాగ్రత్త చర్యగా జగన్ రెడ్డి గేటు-2 ని మూసేయించి, గోడ కట్టించారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు బుధవారం గోడ పగలకొట్టించి, ఆ గేటును తిరిగి తెరిపించారు. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ ప్రజలకు తమ సమస్యలు చెప్పుకొనే అవకాశం కల్పించడం ప్రభుత్వ కనీస బాధ్యత అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య నిలయమైన శాసనసభ గేట్లు తెరిచే ఉండాలి. రాష్ట్రంలో ఇప్పుడున్నది ప్రజాస్వామ్య ప్రభుత్వం, ప్రజలకి అందుబాటులో ఉండే ప్రభుత్వం. ఇది ప్రజా అసెంబ్లీ అని స్పష్టం చేశారు.

## గుండెపోటుతో అసెంబ్లీ మార్షల్ మృతి కుటుంబానికి స్పీకర్ అయ్యన్న భరోసా



అమరావతి(చైతన్యరథం): అసెంబ్లీ మార్షల్ (కానిస్టేబుల్) కూచిపూడి లదియారావు బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. అసెంబ్లీ ఆవరణలో డ్యూటీ చేస్తుండగా తీవ్రమైన గుండెనొప్పితో అపస్మారక స్థితి చేరుకోగా తోటి సిబ్బంది ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు.. మార్షల్ లదియారావు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు. ప్రభుత్వం నుంచి ఆ కుటుంబానికి రావాల్సిన ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపడతామన్నారు. కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

# కష్టాల్లో ఉన్న ప్రజలకు ఆపన్నహస్తం లోకేష్!

- మీ కమిట్‌మెంట్‌కు హ్యాట్సాఫ్ అంటూ నెటిజన్ల ప్రశంసలు
- మంత్రి లోకేష్ చొరవతో గల్ఫ్ బాధితుడు శివ కథ సుఖాంతం



అమరావతి(చైతన్యరథం): కష్టాల్లో ఉన్న వారి వరైనా సాయం కోరితే నేనున్నానని భరోసానివ్వడం యువనేత నారా లోకేష్ నైజం. ఈ అరుదైన లక్షణమే ఆయనను కోట్లాదిమంది ప్రజల అభిమాన నేతగా మార్చింది. ఏజెంట్ల చేతిలో మోసపోయి గల్ఫ్‌లో చిక్కుకున్న శివ ఉదంతం చివరకు మంత్రి లోకేష్ చొరవతో సుఖాంతమైంది. తాజాగా అన్నమయ్య జిల్లా చింతపర్తికి చెందిన శివ పొట్టకూటి కోసం గల్ఫ్ వెళ్లి అక్కడ పడుతున్న ఇబ్బందుల తాలూకా వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేయగా, వైరల్ అయిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ వెనువెంటనే స్పందించి ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ విభాగాన్ని అప్రమత్తం చేసి, తక్షణమే శివను ఇండియాకు రప్పించే ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. శివ విడుదల చేసిన వీడియోలో తాను ఎక్కడనుంచి మాట్లాడుతున్నది చెప్పకపోవడంతో అతడి అడ్రస్‌ను గుర్తించేందుకు ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం కొంత కష్టపడాల్సి వచ్చింది. లోకేష్ ఆదేశాలతో రెండు రోజులపాటు గాలించిన గల్ఫ్ టీడీపీ విభాగం నాయకులు... ఎట్టకేలకు శివ అడ్రస్‌ను గుర్తించి అతడు తిరిగి స్వస్థలానికి చేరడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం కువైట్ నుంచి స్వస్థలమైన చింతపర్తికి చేరుకున్న శివ మీడియాతో మాట్లాడుతూ... మంత్రి నారా లోకేష్ చొరవతో తాను బతికి బయట పడ్డానని, తాను స్వగ్రామానికి రావడానికి మంత్రి లోకేష్ చేసిన సాయం మరువ లేనని కన్నీళ్ల పర్యంతమయ్యాడు. శివ స్వస్థలానికి చేరడానికి సహకరించిన లోకేష్‌కు ఆయన కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. లోకేష్‌కు తాము జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. కేవలం సోషల్ మీడియాలో వచ్చిన వీడియో చూసి స్పందించి శివ కథను సుఖాంతం చేసిన మంత్రి లోకేష్‌పై సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. లోకేష్ పనితీరును నేటితరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని ఒక నెటిజన్ అభిప్రాయపడ్డారు. కష్టాల్లో ఉన్నప్రజల కోసం ఎందాకైనా వెళ్లి ఆపన్నహస్తం అందించే మీ కమిట్మెంట్‌కు హ్యాట్సాఫ్ అంటూ బాలాజీగుప్త అనే నెటిజన్ లోకేష్‌ను అభినందించారు.

# పారిశుధ్య కార్మికులంటే అంటరానివాళ్లా రోజా!

- ఫొటో కోసం వస్తే దూరంగా ఉండాలంటూ చేత్తో సైగలు
- వైసీపీ నాయకురాలి తీరుపై తీవ్ర విమర్శలు



తమిళనాడులోని తిరుచ్చెందుర్ సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి భర్త సెల్వమణితో పాటు వెళ్లిన వైసీపీ నాయకురాలు, మాజీమంత్రి రోజా అక్కడ పారిశుద్ధ్య కార్మికులతో ప్రవర్తించిన తీరు సోషల్ మీడియాలో వైరల్‌గా బారి విమర్శలపాలవుతోంది. తిరుచ్చెందూర్ సుబ్రమణియస్వామి ఆలయంలో రెండురోజుల క్రితం నిర్వహించిన వరుషాభిషేకంలో రోజా, ఆమె భర్త సెల్వమణి పాల్గొన్నారు. రోజాను చూసి ఆమెతో ఒక ఫోటో తీసుకోవాలి అనే ఉద్దేశంతో ఆ ఆలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు దగ్గరకు రాబోతుండగా.. దగ్గరకు రావద్దంటూ రోజా వారిని అడ్డుకున్నారు. అక్కడే ఆగాలి,దగ్గరకు రావద్దు అన్నట్టుగా చేతితో సైగలు చేస్తూ రోజా వారిని వారించారు. దూరంగా నిల్చోవాలని చేయి చూపిస్తూ రోజా చెప్పడం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో వారు కొంత దూరం జరిగి ఆమెతో ఫోటో తీసుకున్నారు. దీంతో రోజా మరోసారి తన బుద్ధిని బయట పెట్టుకుంది అంటూ నెటిజన్లు మండిపడుతున్నారు. ప్రజలతో ఇలా దూరం వ్యవహరించడం వల్లే ఆమె మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయ్యారని కామెంట్స్ చేస్తున్నారు. ఎందుకు ఓటమి చెందిందో ఆమెకు ఇంకా అర్థం కానట్టే ఉందని అంటున్నారు. రాష్ట్రం ఏదైనా.. పారిశుద్ధ్య కార్మికులనను మరీ అంటరాని వాళ్లలా ట్రీట్ చేస్తారా అంటూ ఆమెపై మండి పడుతున్నారు. గతంలో కూడా ఒక నిరసన కార్యక్రమంలో పాల్గొంటూ రోజా ఇదే తరహాలో వ్యాఖ్యలు చేసి ఎస్సీ, ఎస్టీల మీద తనకున్న అభిప్రాయాన్ని వెళ్లబుచ్చారు. మేమేమి ఎస్సీ, ఎస్టీలం కాదండి, మా దగ్గరకు రావచ్చు అంటూ అక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారిపై తన కులాహంకారం ప్రదర్శించారు. ఇప్పుడు కూడా పారిశుద్ధ్య కార్మికులు తనను తాకకుండా వారిని వారించింది రోజా. ఎస్సీ, ఎస్టీలను తాకకూడదు అంటూ ఒక సారి వ్యాఖ్యానించిన రోజా తన మాటలకు కట్టుబడే ఇప్పుడు పారిశుద్ధ్య కార్మికులను దూరం జరగమని చెప్పారా? పారిశుద్ధ్య కార్మికులంటే రోజాకు ఇంత చిన్న చూపా అంటూ రోజా వైఖరిని ఎండగడుతున్నారు. ఎన్నికలొచ్చినప్పుడు నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ వారి కాలనీలో ఎన్నికల ప్రచారాలు చేసుకుని వారి పిల్లలను ఎత్తుకుని, ఫోటోలకు ఫోజులిచ్చిన రోజా ఇప్పుడు మాత్రం పారిశుద్ధ్య కార్మికులను దగ్గరకు రావొద్దంటూ సైగలు చెయ్యడంలో అర్థమేమిటి? అంటే రోజా దృష్టిలో ఎస్సీ,ఎస్టీ ప్రజలు ఓటుబ్యాంకు మాత్రమేనా? ప్రజాజీవితంలో ఉన్న రోజాచేసిన ఈచర్య కచ్చితంగా సమాజంపై చెడు ప్రభావాన్ని చూపిస్తుంది.

రోజా వైఖరి మీద పత్రికలు విరుచుకుపడుతున్నాయి. తమిళనాదు మాలై మలర్ నుండి జాతీయ మీడియా ఇండియా టుడే వరకు రోజా తీరును ఎండగట్టాయి.

గతంలో తాను నిర్వహించిన పర్యాటక శాఖలో జగన్ దంపతుల కోసం రిషికొండమీద బీచ్ ప్యాలస్ కట్టించి,పూజలు చేసిన రోజా.. తన శాఖలో అవినీతికి పాల్పడడమే కాకుండా నగిరిని కూడా ఆసాంతం నాకేసింది. నగిరి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పి ఘోరఓటమిని బహుమానంగా ఇచ్చారు. అయినప్పటికీ రోజాకు ఇంకా కుల, అధికార మద అహంకారం తగ్గినట్లు లేదు.

# జాతీయ, రాష్ట్ర రహదారులపై కేంద్రమంత్రి గడ్కరీ సమీక్ష

- రేణిగుంట విమానాశ్రయంలో ఘనస్వాగతం
- నేటి ఉదయం తిరుమల శ్రీవారి దర్శనం

తిరుపతి: రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్రంలోని జాతీయ రహదారులు, హైవే ప్రాజెక్టులు, రాష్ట్ర రహదారుల పరిస్థితిపై ప్రజాప్రతినిధులు, అధికారులతో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం మధ్యాహ్నం సమీక్షించారు. రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న గడ్కరీకి ఈ సందర్భంగా ఏపీ రహదారులు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, తిరుపతి ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, ఆరణి శ్రీనివాసులు, పలువురు అధికారులు, బీజేపీ నాయకుడు భానుప్రకాష్ రెడ్డి, తదితరులు ఆయనకు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్టులోని వీఐపీ లాంజ్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో గడ్కరీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటికే రాజధాని అమరావతిని ఏపీలోని ఇతర ప్రాంతాలు, పక్క రాష్ట్రాలతో అనుసంధానించే పలు రహదారుల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ప్రాథమికంగా ఆమోదం తెలిపింది. 189 కి.మీ. పొడవైన అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డు(ఓఆర్ఆర్) సహా కీలక ప్రాజెక్టులపై రాష్ట్ర మంత్రి జనార్ధన్ రెడ్డి, అధికారులతో కేంద్ర మంత్రి మాట్లాడినట్లు సమాచారం. అలాగే విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు, విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నిడమనూరు వరకు ఫ్లైఓవర్ ఏర్పాటు సహా రాష్ట్రంలోని రోడ్లు, రహదారుల పరిస్థితిపై కేంద్ర మంత్రి అధికారులతో చర్చించినట్లు తెలుస్తోంది.



సమీక్ష అనంతరం మదనపల్లెలోని సత్సంగ్ ఫౌండేషన్‌కు నితిన్ గడ్కరీ హెలికాప్టర్‌లో బయలుదేరారు. రాత్రికి తిరుమల చేరుకుని, గురువారం ఉదయం ప్రాతఃకాల సమయంలో స్వామి వారిని ఆయన దర్శించు కోనున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయన తిరుగు ప్రయాణం చేయనున్నారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# పాశవిక పాలకుడు!

[illegible]

## మాటకు మాట



[illegible]



[illegible]

## మనం బాగుంటాం..

# మట్టి బాగుంటుంది!!

మట్టిని కాపాడటం మర్చిపోతే..
మనిషిని కాపాడుకోవడం మర్చిపోయినట్లే!

-మహాత్మా గాంధీ

[illegible]

-ప్రవవి

[illegible]

[illegible]

-రైతు సాధికార సంస్థ కార్యనిర్వాహక
వైస్ ఛైర్మన్ విజయకుమార్

[illegible]

[illegible]

చైతన్యరథం



## టీడీపీ కార్యాలయానికి
# తరలివచ్చిన అర్జీదారులు

- ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి సవిత
- వైసీపీ నేతల భూకబ్జాలపైనే ఎక్కువగా ఫిర్యాదులు
- పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారు
- మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని వెల్లడి



మంగళగిరి(చైతన్యరథం): బీసీ సంక్షేమ, జౌళి, వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి సంజీవ రెడ్డి గారి సవిత బుధవారం మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. పెద్దసంఖ్యలో అర్జీదారులు తరలివచ్చి తమ సమస్యలను విన్న వించుకున్నారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఇక నుంచి మంత్రులు ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. అందులో భాగంగా మంత్రి సవిత స్వయంగా అర్జీలను స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

### రాష్ట్రం బాగుండాలన్నదే చంద్రబాబు ఆకాంక్ష

అనంతరం మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం బాగుండాలన్నదే చంద్రబాబు ముఖ్య ఆకాంక్ష అని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంపద సృష్టించి రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టగలరని ప్రజలు నమ్మి అఖండ విజయాన్ని అందిం చారన్నారు. ఇది ప్రజా పాలన..కక్ష సాధింపు వద్దు... ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసు కోవాలి... ఒక్కొక్కటిగా వాటిని పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలి అని తమ నాయకుడు చంద్రబాబు చెప్పారు. అందులో భాగంగానే పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించినట్లు చెప్పారు.

### వైసీపీ నేతల భూకబ్జాలే ఎక్కువగా ఉన్నాయి

వచ్చిన ఫిర్యాదుల్లో అధికంగా వైసీపీ నేతల భూకబ్జాలు, గంజాయి, అమ్మాయిల మిస్సింగ్‌తో పాటు అనేకం ఉన్నాయి. నా పరిధిలో ఉన్నవి నేను వెంటనే సంబంధిత అధికా రులకు ఫోన్ చేసి పరిష్కరించా.. లీగల్ సమస్యలను



ఒక్కొక్కటిగా పరిష్కరిస్తాం. రాజు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది...రాజే బాగాలేకుంటే రాజ్యం ఎలా బాగుంటుంది. గత ఐదేళ్లు జగన్‌రెడ్డి ఏం చేశాడో..ఆయన 150మంది ఎమ్మెల్యేలు అదే చేశారు. అనంతపురం జిల్లా నుంచి కూడా భూ సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. వాటి పరిష్కారానికి కృషి చేస్తా. గత ఐదేళ్లు ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి మాఫియాలతో వైసీపీ నేతలు దోచుకోవడం.. దాచు కోవడం తప్ప ఈ రాష్ట్రానికి చేసిన మేలు ఒక్కటి కూడా లేదు. ఎక్కడ చూసినా భూ దందాలు, గంజాయే కని పిస్తుంది. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన వైసీపీ నేత లు మాట్లాడడానికి కూడా అనర్హులు. వారి గురించి మేము మాట్లాడాల్సిన అవసరం లేదని తెలిపారు.

### హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

మా నాయకుడు మాకు దశ, దిశ నిర్దేశిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం మేము ముందు కెళుతున్నాం. కూటమి నేతలు చెప్పిన విధంగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసు కుంటూ వెళుతున్నాం. దానికి నిదర్శనం చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే పెట్టిన ఐదు సంతకాలు.పింఛన్ పెంపు, ఉచిత ఇసుక, ధాన్యం బకాయిల చెల్లింపులు ఇలా అన్నీ అమలు చేస్తున్నాం. అన్న క్యాంటీన్లను కూడా త్వరలోనే ప్రారంభిస్తాం. అభివృద్ధే ధ్యేయంగా పనిచేయబోతు న్నాం. ప్రజలు ఎన్డీయే కూటమిని నమ్మి సంపూర్ణమైన మెజార్టీ ఇచ్చారు. ప్రజలు ఏమి ఆశిస్తున్నారో మాకు అర్థం అయింది. ప్రజల ఆశలను నిలబెడతామన్న నమ్మ కం మాకు ఉందని తెలిపారు.



## రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్ల అభివృద్ధికి చర్యలు

- రైతులకు, వినియోగదారులకు ప్రయోజనం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం (చైతన్యరథం): రైతులకు, వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.

బుధవారం శ్రీకాకుళం జిల్లా కోట బొమ్మాళి రైతు బజారును పరిశీలించారు. నాణ్యమైన కూరగాయలు రైతులు నేరుగా వినియోగదారులకు నిర్దేశించిన ధరలకు విక్రయించే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వం రైతు బజార్లను నిర్వీర్యం చేసిందని, తిరిగి ఎన్డీయే ప్రభుత్వం రైతు బజార్లకు పూర్వ వైభవం తీసుకువస్తుందని అన్నారు.



## ఎర్రమట్టి దిబ్బల విధ్వంసంపై సీఎంఓ ఆగ్రహం

- తవ్వకాల నిలిపివేత
- నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌కు ఆదేశం

అమరావతి: విశాఖలోని భీమిలి ఎర్రమట్టి దిబ్బల విధ్వంసంపై ఏపీ సీఎం కార్యాలయం (సీఎంవో) స్పందించింది. విశాఖజిల్లా అధికారులతో మాట్లాడి తవ్వకాలను నిలిపి వేయించింది. పర్యావరణానికి హాని కలిగించే ఇలాంటి చర్యలపై అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను సీఎంఓ ఆదేశించింది.

గత వైసీపీ పాలనలో విశాఖలో తీవ్ర స్థాయిలో పర్యావరణ విధ్వంసం జరిగింది. భీమిలిలోని ఎర్రమట్టి దిబ్బలను ఆనుకుని తవ్వకాలు యథేచ్ఛగా జరిగాయి. భౌగోళిక వారసత్వ ప్రదేశంగా గుర్తించిన, ప్రపంచ ప్రసిద్ధ 'ఎర్రమట్టి దిబ్బలు'ముప్పు ముంగిట ఉన్నాయని పర్యావరణ వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో తవ్వకాలు, నేల చదును, తదితర పనులు జరుగుతున్న ప్రదేశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ), రెవెన్యూ అధికారులు బుధవారం పరిశీలించారు. పెద్దసంఖ్యలో జేసీబీలను ఏర్పాటు చేసి, పనులు చేపడుతుంటే ఏం చేస్తున్నారంటూ అధికారులపై జేసీ ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారుల రాక తెలుసుకుని నిర్వాహకులు అంతకుముందే యంత్రాలు, లారీలను అక్కడి నుంచి పంపించేశారు.

ప్రస్తుతం పనులు జరుగుతున్న భూములు భీమునిపట్నం ఎయిడెడ్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీకి గతంలో కేటాయించినవి. కొన్నిరోజులుగా ఆ భూముల్లో ఉన్న ఎర్రమట్టి దిబ్బలను భారీ యంత్రాలతో తవ్వి చదును చేస్తున్నారు. ఇటీవల ఈ పనులు మరింత వేగవంతం అయ్యాయి. సొసైటీ ఇళ్ల ప్లాట్లకు అనువుగా, లారీలు తిరిగేందుకు వీలుగా బయట నుంచి కొంత గ్రావెల్ తెచ్చి రోడ్లు వేస్తున్నారు. ఎంత వర్షం పడినా నీరంతా భూమిలోకి ఇంకేలా చేయడం ఇక్కడి ఎర్రమట్టి దిబ్బల ప్రత్యేకత. అలాంటి సున్నిత ప్రదేశానికి ఆనుకుని తాజాగా పనులు చేపట్టడంపై పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎర్రమట్టి దిబ్బలను యథేచ్ఛగా తవ్వేస్తున్నారంటూ వస్తున్న వార్తలపై సీఎంఓ ఆగ్రహం వ్యక్తం చేయటంతో ఉన్నతాధికారులు స్పందించి ఆ ప్రదేశాన్ని పరిశీలించారు.



## గత ప్రభుత్వంలో

# అవినీతితోనే ఫ్యాక్టరీలలో ప్రమాదాలు

- సేఫ్టీ ఆడిట్‌ను థర్డ్ పార్టీకి ఇచ్చి లంచాలు దోచుకున్నారు
- దీనిపై సాంకేతిక నిపుణులతో సమీక్ష చేయిస్తాం
- పెద్దిరెడ్డి, ఆయన టీం చేసిన దందాతో ప్రజలకు ఇబ్బందులు
- ఇసుకలో కోట్లు నొక్కేసి నేడు జగ్గిరెడ్డి వేదాలు వల్లిస్తున్నారు
- ధాన్యం డబ్బు చెల్లించకుండా రైతుల ఆత్మహత్యలకు కారణమయ్యారు
- రూ.3000 వేల కోట్ల భవన నిర్మాణ కార్మికుల నిధులను మళ్లించారు
- ఈఎస్ఐ ఆసుపత్రుల నిధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించారు
- వైసీపీకి కొమ్ముకాసిన అధికారులు మారాలి..ఇకపై ఆటలు సాగవు
- ఎక్కడ రూల్స్ అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటాం
- దోపిడీ చేసి అబద్ధాలతో ప్రెస్‌మీట్‌లు పెడితే ప్రజలు నమ్మరు
- కార్మిక, కర్మాగార, బాయిలర్స్, వైద్య బీమా సేవల మంత్రి వాసంశెట్టి



మంగళగిరి(చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అనుభవం లేని అధికారులను నియమించి థర్డ్‌పార్టీ చేతిలో సేఫ్టీ ఆడిట్‌ను పెట్టి లంచాలు కొల్లగొట్టడంతోనే నేడు ఫ్యాక్టరీలలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్, వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత ఇసుకపై జగ్గిరెడ్డి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మండిపడ్డారు. గత ఐదేళ్లు ఇసుక మాఫియాను గుప్పిట్లో పెట్టుకుని కోట్లు కొల్లగొట్టిన వ్యక్తి జగ్గిరెడ్డి అని, ఇసుకను గుప్పిట్లో పెట్టుకుని భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టారని విమర్శించారు. వైసీపీ పాలనలో ఇసుకలో రూ.9750 కోట్లు కొట్టేశారని పేర్కొన్నారు.

### భవన నిర్మాణ కార్మికుల నిధులను దారిమళ్లించారు

సుమారు 30లక్షల మంది భవన నిర్మాణకార్మికులు వైసీపీ అరాచక పాలనలో రోడ్డున పడ్డారని వ్యాఖ్యానించారు. సుమారు రూ.3000 కోట్ల భవన నిర్మాణ కార్మికులకు చెందిన నిధులను దారిమళ్లించారు. ఈఎస్ఐ ఆసుపత్రులను నిర్లక్ష్యం చేశారు.కేంద్రం నుంచి వచ్చిన రూ.400కోట్లలో రూ.300కోట్లు తిరిగి కేంద్రానికి పోయింది. అంటే వైసీపీ అసమర్థత ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రైతుల గురించి మాట్లాడే హక్కు వైసీపీ లేదని, వారి అరాచక పాలనలో రైతుల ఆత్మహత్యల్లో ఏపీ దేశంలో మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఖజానాను ఖాళీ చేసి ధాన్యం డబ్బులు కూడా చెల్లించకుండా రైతులను ఇబ్బంది పెట్టారని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.1000 కోట్లు చెల్లించి రైతులను ఆదుకున్నామని తెలిపారు.

### ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం

ఓటమిని జీర్ణించుకోలేక వైసీపీ నేతలు ఉలిక్కిపడుతున్నారు. అబద్ధాలతో అవగాహన లేని ప్రెస్‌మీట్‌లు పెడుతున్నారు. నిరుద్యోగుల సమస్యలపై జగ్గిరెడ్డి మాటలు హాస్యాస్పదం గా ఉన్నాయి. వికాస సంస్థతో ద్వారంపూడి దోపిడీ గురించి అందరికీ తెలుసు. ఇచ్చిన మాట ప్రకారం 1వ తేదీనే రూ.7000 పింఛన్ ఇచ్చాం. సూపర్ సిక్స్‌లో భాగంగా నిరు ద్యోగ భృతి, మెగా డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పాం. అన్నట్లుగానే మెగా డీఎస్సీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. దానిపై సీఎం చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే సంతకం చేశా రు. నిరుద్యోగ భృతికి మేము కట్టుబడి ఉన్నాం.

స్కిల్ సెన్సెస్‌తో ఉపాధి కల్పన కృషి చేస్తాం. చంద్రబాబు పాలనలో ఖచ్చితంగా ఐదు లక్షల ఉద్యోగాలు ఇస్తాం. మీ అవినీతి అరాచక పాలనకు ఫలితమే.. మీకు వచ్చిన 11 సీట్లు. అధికారం కోల్పోయిన మీరు నిరుద్యోగ భృతి కోసం ఎదురు చూస్తున్నారు. టీవీలు చూస్తూ ఉండండి మేము ఖచ్చితంగా అమలు చేస్తాం, పవన్‌కళ్యాణ్, లోకేష్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్రను తయారు చేస్తాం.

### విచ్చలవిడిగా లైసెన్సులు... వైసీపీ నేతల పాపాలతో ప్రమాదాలు

ఇటీవలే పలు ఫ్యాక్టరీలలో ప్రమాదాలు జరిగి నలుగురు చనిపోవడం చాలా బాధాకరం. నేడు అచ్చుతాపురంలో వసంత్ కెమికల్స్‌లో కూడా ప్రమాదం చోటుచేసుకుని ప్రదీప్ అనేవ్యక్తి మరణించాడు. అలాగే సామర్లకోట మండలం అచ్చంపేటలోని జనని కాంక్రీట్ రెడీ మిక్స్ కంపెనీలో ప్రమాదం జరింది. ఈ ప్రమాదంలో 18 ఏళ్ల యువకుడు రెడిమిక్స్ మిల్‌లో పడి మృతి చెందాడు. యాజమాన్యాలు మృతులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాయి. ఎక్స్‌గ్రేషియాను పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుభవం లేని అధికారులను నియమించడం, సేఫ్టీ ఆడిట్ అనే దాన్ని థర్డ్ పార్టీ ఏజెన్సీలకు ఇచ్చి లంచాలు దోచుకుని విచ్చలవిడిగా లైసెన్స్‌లు జారీ చేయడంతో ఈ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సేఫ్టీ అడిట్‌పై సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో సమీక్ష చేస్తాం. అన్ని ఫ్యాక్టరీలు, బాయిలర్స్ పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించాం.

### పెద్దిరెడ్డి దందాతో ప్రజలకు ఇబ్బందులు

ఏపీ జెన్ కో 1800 మెగావాట్ల ప్రాజెక్టుపై నాలుగేళ్లు నిర్లక్ష్యంగా ఉండి హడావిడిగా ఎన్నికల ముందు అసంపూర్తి ప్రాజెక్టులను ప్రారంభించడంతోనే ప్రమాదం చోటు చేసుకుంది. బూడిద తింటానికి పెద్దిరెడ్డి, ఆయన టీం చేసిన దందా వల్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం థర్డ్ పార్టీలతో ఫ్యాక్టరీలను బెదిరించి డబ్బులు దోచుకున్నారు. థర్డ్ పార్టీ, అధికారులు కుమ్మక్కై ఫ్యాక్టరీలలో భద్రతా చర్యలను నిర్లక్ష్యం చేయడం వల్లే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇకపై ఎక్కడైనా రూల్స్ అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటాం. వైసీపీ పాలనలో అక్రమాలకు అలవాటుపడిన అధికారులు ఇప్పటి కైనా మారాలి.. ఇకపై వారి ఆటలు సాగవని హెచ్చరించారు.

# రైతుల ఆదాయం పెంపే లక్ష్యం



- వ్యవసాయానికి సాంకేతిక పరిజ్ఞానం అనుసంధానం
- పెట్టుబడి వ్యయం తగ్గించేందుకు కార్యాచరణ ప్రణాళిక
- ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రోత్సాహం
- కేంద్ర, రాష్ట్ర పథకాలను అన్నదాతలకు చేరువ చేస్తాం
- వృద్ధి రేటు పెరిగేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం
- తనపై నమ్మకముంచిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు
- వ్యవసాయశాఖ నూతన కమిషనర్ ఎస్.ఢిల్లీరావు
- మంగళగిరి కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ

మంగళగిరి: అన్నపూర్ణగా పేరుగాంచిన రాష్ట్రంలో రైతుల ఆదాయంపెంపే లక్ష్యంగా కృషిచేస్తానని నూతన వ్యవసాయ శాఖ కమిషనర్ ఎస్.ఢిల్లీరావు పేర్కొన్నారు. మంగళగిరి వ్యవసాయ శాఖ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఆయనకు వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం నడుమ కార్యాలయ ఉద్యోగులు ఆహ్వానించారు. అనంతరం కార్యాలయంలో విధులకు సంబంధించిన దస్త్రంపై సంతకంచేసి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రైతుప్రయోజనాల కోసం వ్యవసాయశాఖ తీసుకోనున్న చర్యలను వివరించారు. విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయరంగానికి అనుసంధానం చేయ దానికి ఉన్న అవకాశాలు, లాభ నష్టాలను బేరీజు వేసుకుని రైతులకు ప్రయోజనకరంగా ఉండేలా అమలు చేస్తామన్నారు. ముఖ్యంగా పెట్టుబడి వ్యయం తగ్గించేందుకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పెంచేందుకు అవసరమైన కార్యాచరణను అమలు చేస్తామన్నారు.

### ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రోత్సాహం

ఇటీవల ప్రకృతి వ్యవసాయంలో మన రాష్ట్రానికి లభించిన అంతర్జాతీయ పురస్కారం "గుల్బెంకియన్ ప్రైజ్‌ఫర్ హ్యుమానిటీ"స్ఫూర్తితో ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రోత్సాహం లభించేలా రైతులను సిద్ధం చేస్తామన్నారు.ప్రకృతి వ్యవసాయంలో ప్రధానంగా రసాయనాల వినియోగం ద్వారా తగ్గుతున్న భూసారం వల్ల నష్టపోతున్న రైతులలో అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ కృషి చేస్తుందని వివరించారు. రైతులు పండిస్తున్న ప్రతి పంటకు గిట్టుబాటు ధర లభించేందుకు, రైతులు మరింత ఎక్కువ దిగుబడి సాధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో మాస్టర్స్ డిగ్రీ చేసిన తనపై నమ్మకంతో వ్యవసాయశాఖను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

### వ్యవసాయ వృద్ధి రేటు పెంపునకు కృషి

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనం కోసం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని రైతు చెంతకు చేరేలా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం నాలుగు శాతంగా ఉన్న రాష్ట్ర వ్యవసాయ వృద్ధి రేటును కనీసం ఇంకొక శాతమైనా పెరిగేందుకు తమ శాఖ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేస్తారని చెప్పారు. నకిలీ ఎరువులు, పురుగుమందులు విక్రయించేవారిపై ఉక్కుపాదంమోపి నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.క్రిమిసంహారక మందుల వినియోగంలో కూడా వ్యవసాయ శాఖ రైతులలో చైతన్యం పెంచేలా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులకు శిక్షణ ఇస్తామన్నారు.అనంతరం చిర్రావూరు గ్రామానికి చెందిన పోకల పాములు,వీరిశెట్టి శివయ్య,శ్రీనివాసరావు, చిన్న వడ్లపూడి గ్రామానికి చెందిన గూడూరు గోపాలరావు, రాయంకుల వెంకటేశ్వరరావు, వలివేటి జగన్మోహన్ రావులను ఆయన సన్మానించారు.శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.వి.వి.స్వర్ణ జయలక్ష్మి, రాష్ట్ర వ్యవసాయ విస్తరణ, శిక్షణ కేంద్రం డైరెక్టర్ బి.ప్రసాద్, ఆత్మ డైరెక్టర్ వివి విజయలక్ష్మి,జాయింట్ డైరెక్టర్ వి.శ్రీధర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.బాలసుబ్రమణ్యం, జె.జగ్గారావు, జిల్లా వ్యవసాయ అధికారులు ఎస్.నాగమణెమ్మ, వెంకటేశ్వర్లు, విజయభారతి, బాలభాస్కర్, ఏవోఏ సంఘం కార్యదర్శి ప్రవీణ్, పలువురు అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేయాలి

**కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి మంత్రి మండిపల్లి వినతి**

మదనపల్లి(చైతన్యరథం): అన్నమయ్య జిల్లాలో రోడ్డు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి జిల్లా అభివృద్ధికి బాటలు వేయాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం మదనపల్లికి వచ్చిన కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. అంతకుముందు గడ్కరీకి ఘనస్వాగతం పలికారు. ప్రధానంగా రాజంపేట -రాయచోటి - కదిరి రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా 135కి.మీ అప్‌గ్రేడేషన్ చేయాలని కోరారు. ఈ రహదారి మూడు జాతీయ రహదారులు రాజంపేట వద్ద ఎన్‌హెచ్-716 (రేణిగుంట-కడప రోడ్డు), రాయచోటి వద్ద ఎన్‌హెచ్-40 (కర్నూలు-చిత్తూరు-రాణీపేటరోడ్), కదిరి వద్ద ఎన్‌హెచ్-42 (ఉరవ కొండ-అనంతపురం-కదిరి-మదనపల్లి-కృష్ణగిరి రోడ్డు)లతో అనుసంధానం అవుతుందన్నారు. ఎన్‌హెచ్-40కి సంబంధించి కడప - రాయచోటి రోడ్డు నుంచి 2 లైన్ల చదును చేయబడిన వైపు నుంచి 4 లైన్ల వరకు విస్తరించడం,సీఆర్ఎఫ్ పథకంకింద రూ.109.70కోట్ల అంచనా వ్యయంతో 72.180కిలోమీటర్ల మేర 6 రోడ్ల విస్తరణకు చర్యలుతీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లాలో మౌలికరంగ వసతులు, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.



# ఘనంగా ప్రారంభమైన రొట్టెల పండుగ



నెల్లూరులో బుధవారం రొట్టెల పండుగ ఘనంగా ప్రారంభమైంది. పండుగ జరిగే బారాషహీద్ దర్గా వద్ద భారీ స్థాయిలో భక్తుల సందడి నెలకొంది. కోరిందే వరాల రొట్టెను అందుకునేందుకు వివిధ ప్రాంతాలనుంచి వేలాదిగా తరలివచ్చారు. స్వర్ణాల చెరువులో పుణ్యస్నానాలు చేశారు. అనంతరం కోర్కెల రొట్టెలు పంచుకున్నారు. భక్తుల రాకతో స్వర్ణాల చెరువు ఘాట్, దర్గా అవరణలో సందడి నెలకొంది. హిందూ, ముస్లింలు కలిసి ఈ వేడుకను నిర్వహిస్తుంటారు. దేశం నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు ఈ పండుగ కోసం తరలివచ్చారు. రొట్టెల పండుగను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. దాదాపు రెండు వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. రొట్టెల పండుగ కోసం భారీగా ఏర్పాట్లు చేశారు. మంత్రి నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు..













## ముచ్చుమర్రి బాలిక హత్యాచారం కేసు..

# సీఐ, ఎస్ఐ సస్పెన్షన్

### - మృతదేహం కోసం కొనసాగుతున్న గాలింపు

నంద్యాల: నంద్యాల జిల్లా ముచ్చుమర్రి బాలిక హత్యాచారం కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు పోలీసు అధికారులపై వేటు పడింది. కర్నూలు రేంజి డీఐజీ విజయరావు ఇద్దరు పోలీసుల అధికారులపై సస్పెన్షన్ వేటు వేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం, క్రమ శిక్షణ ఉల్లంఘించారంటూ నందికొట్కూరు రూరల్ సీఐ విజయభాస్కర్, ముచ్చుమర్రి ఎస్సై జయశేఖర్ లను సస్పెండ్ చేశారు.విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఐజీ హెచ్చరించారు.

ముచ్చుమర్రిలో ఓ బాలికపై ముగ్గురు మైనర్ బాలురు అత్యాచారం చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేయడం తెలిసిందే. ఈ విషయాన్ని బాలురు తమ పెద్దలకు తెలియజేయగా, అందులో ఓ బాలుడి తండ్రి, మరో బాలుడి పెదనాన్న బాలిక మృతదేహానికి రాళ్లు కట్టి కృష్ణా నదిలో విసిరేశారు. ఈ ఘటనలో పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలిం చారు.కృష్ణానదిలో బాలిక మృతదేహం కోసం గాలింపు చేపట్టారు.

ఇలా ఉంటే సంచలనం సృష్టించిన ముచ్చుమర్రి బాలిక అదృశ్యం ఘటనలో వెలుగులోకి వస్తున్న విషయాలు పోలీసులను నివ్వెరపరుస్తున్నాయి. నిండా పది హేనేళ్లు కూడా లేని ముగ్గురు బాలురు ఈ నెల 7న పార్కులో ఆడుకుంటున్న బాలికపై అత్యాచారం చేసి ఆపై గొంతు నులిమి చంపేశారు. నిందితుల్లో ఇద్దరు పదో తరగతి చదువుతుండగా, మరో బాలుడు ఆరో తరగతి చదువుతుండడం గమనార్హం. పోలీసుల విచార ణలో నిందితులు నేరాన్ని అంగీకరించారు. ఆ తర్వాత శవాన్ని మాయం చేయడంలో ఓ బాలుడి తండ్రి, పెదనాన్న పాత్ర ఉందని తెలిసి వారిని అదుపులోకి తీసుకుని విచారించడంతో మరో ఘాతుకం వెలుగు లోకి వచ్చింది.

### మృతదేహానికి బండరాయి కట్టి..

బాలికపై అత్యాచారానికి పాల్పడిన బాలురు విషయాన్ని ఎక్కడ బయటపెట్టేస్తుందోనని భయపడి బాలిక గొంతు నులిమి హత్య చేశారు. ఆపై మృతదేహాన్ని తీసుకెళ్లి కేసీ కెనాల్ దగ్గర ముళ్లపొదల్లో దాచి ఇంటికెళ్లిపోయారు.

నిందితుల్లో ఒకడు విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పడంతో బాలుడి తండ్రి, పెదనాన్ని కలిసి మృతదేహాన్ని బైక్‌పై వనములపాడు మీదుగా కృష్ణా నది వద్దకు తీసుకెళ్లారు. మృతదేహాన్ని అలానే పడేస్తే తేలుతుందని భావించి బండరాయి కట్టి నీటిలో పడేశారు. కాగా, నిందితులు చెప్పిన ప్రాంతంలో గాలించినా మృతదేహం దొరక్కపోవడం అనుమానాలకు తావిస్తోంది. బాలిక మృతదేహం లభించే వరకు గాలింపు కొనసాగుతుందని నద్యాల ఎస్పీ అదిరాజ్ సింగ్ తెలిపారు.

### జువైనల్ హోంకు నిందితులు

ఈ కేసులో నిందితులైన బాలురను పోలీసులు జువైనల్ హోంకు తరలించారు. మృతదేహాన్ని మాయం చేయడంలో సహకరించిన కాటం యోహాన్, బొల్లెద్దుల సద్గురుడును రిమాండ్‌కు తరలించారు.

# వైసీపీ దోపిడీని వివరించేందుకే శ్వేతపత్రాలు

- జగన్ పాలనలో 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు
- జగన్ తీసుకొచ్చిన భయంకరమైన చట్టమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్
- మీడియా సమావేశంలో మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



గురజాల (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయడం జరుగుతుందని టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. వైసీపీ పాలకులు ఏ విధంగా అక్రమాలు చేశారో, దందాలు చేశారో, ఎంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేతపత్రాల ద్వారా బయటపెడుతున్నామని అన్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో దాదాపు 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు జరిగాయని, వాటి విలువ రూ.35,576 కోట్లు పైనే ఉంటుందన్నారు. ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాలు, ఇసుక దందాలో రూ.9,750 కోట్ల దోచుకున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో:512ను రద్దు చేయడం జరిగిందని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసీపీ నేతలు భూదోపిడీకి పాల్పడ్డారని అన్నారు. ప్రైవేటు వ్యక్తిని ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్‌గా నియమించి పేద ప్రజల భూములను కొట్టేయాలని పన్నాగం పన్నారని అన్నారు. ఇంతటి ప్రమాదకరమైన చట్టాన్ని దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలు సైతం అమలు చేయలేదని, కానీ నల్ల చట్టంలోని లొసుగులను గ్రహించిన జగన్‌రెడ్డి ప్రభుత్వం జీవో 512ను జారీ చేసి అక్రమాలను సక్రమంగా మార్చే ఆయుధంగా నల్లచట్టాన్ని వాడుకున్నారు. సొంతవారి కోసం రికార్డులు సృష్టించే ఎత్తుగడను జగన్ రెడ్డి పన్నారని మండిపడ్డారు. గుజరాత్ లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ఇక్కడా తెస్తామని, తాము భూమి యాజమానులని కబ్జాదారులే నిరూపించుకోవాలన్నారు. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైసీపీ నేతలే నిర్ణయించి... అందుకు ముందే స్థలం కొని తిరిగి ప్రభుత్వానికి అధిక రేటుకు అమ్మేశారని అన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియో భూములు, వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములను, తిరుపతి, రేణిగుంటలోని మఠం భూములను, పుంగనూరులో 982 ఎకరాలను కూడా కొట్టేశారు. దస్పల్లా భూములను కొట్టేసి ఇళ్లు కట్టారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్లల ఆస్తి కాజేసేందుకు యత్నించారు. వీటిపై విచారణ చేపట్టాం. 13,800 ఎకరాల అవ భూములను వైసీపీ నేతలకు ధారాదత్తం చేశారు. తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నారు. అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకునేవారు. వాటిలో భవనాలు కట్టుకున్నారు. రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టి ప్రజా ధనాన్ని వృథా చేశారు. భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్లు ఖర్చు చేశారు. భూముల రీసర్వే పేరుతో పాస్ బుక్ లపై జగన్ చిత్రం ముద్రించుకున్నారు. వైసీపీ జిల్లా కార్యాలయాల కోసం రెండేసి ఎకరాలను నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ల లీజుకు ఇచ్చుకున్నారు. మొత్తం రూ.3 వందల కోట్ల విలువైన భూమిని కేటాయించుకున్నారు. కొండలను సైతం జగన్‌రెడ్డి ప్రభుత్వం అనకొండల్లా మింగేసి గుండులు కొట్టేశారు. ఇష్టారంగా నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ ఎమ్మెల్యేలే అక్రమంగా భూగర్భవనరులను తొవ్వేశారు. వైసీపీ నేతలు ఇసుకాసురల అవతారాలెత్తి ఇసుకను మింగేశారు. వందలాది టిప్పర్ల ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నా అధికారులు పట్టించుకోలేదు. ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి నూతన ఇసుక విధానం పేరుతో భవన నిర్మాణ రంగాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం కుప్ప కూల్చింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను సైతం వైసీపీ నాయకులు వదిలి పెట్టలేదు. గృహ నిర్మాణశాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను మింగేశారు. జేపి వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ.800 కోట్లు మినహాయించారు. మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇళ్లు కట్టుకోవచ్చు" అని యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు.

# వైసీపీ వెన్నులో వణుకు పుట్టిస్తున్న శ్వేతపత్రాలు

- దోపిడీలు,దుర్మార్గాలు,బట్టబయలుతో పెరుగుతున్న అసహనం
- వ్యవస్థల్ని నాశనం చేసి శ్వేత పత్రాల పై విమర్శలు చేసే అర్హత ఉందా?
- రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని ప్రజలకు తెలియజేసి తీరుతామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ సవాల్



నరసరావుపేట (చైతన్యరథం): రాష్ట్రానికి,ప్రజలకు జగన్ రెడ్డి చేసిన దగా,ద్రోహాన్ని శ్వేత పత్రాల రూపంలో బయటపెట్టినప్పటి నుండి జగన్ రెడ్డి వారి ముఠా వెన్నులో వణుకు మొదలైందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నిన్న సహజవనరుల లూటీ,ప్రజా సంపద దోపిడీ గురించిన శ్వేత పత్రం విడుదల చూశాక రాష్ట్రాన్ని జగన్ రెడ్డి ముఠా ఎంతలా భ్రష్టు పట్టించిందో తెలుసుకుంటే ఆశ్చర్యం కలుగుతోందన్నారు.ప్రపంచంలో ఏ రాజకీయ నాయకుడు,పాలకుడు చేయని విధంగా రాష్ట్రంలో వ్యవస్థల్ని ధ్వంసం చేశారన్నారు.ఇళ్ల పట్టాల పంపిణీ నుండి ఎర్రచందనం,ఇసుక,మట్టి,గ్రావెల్ సహా చివరికి ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ద్వారా చేసిన దోపిడీ గురించి ప్రజలు తెలుసుకోవాలన్నారు. ప్రపంచంలో ఏ పాలకుడు చేయని విధంగా ప్రజల ఆస్తుల్ని కూడా దోచుకోవడానికి చేసిన ప్రయత్నం జగన్ రెడ్డి దోపిడీ మనస్తత్వానికి నిదర్శనం అన్నారు. అందుకే గుజరాత్ మాదిరిగా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకొచ్చి,కబ్జా దారులు ఆ భూమి తనదేనని నిరూపించుకునే విధంగా చట్టం తీసుకొస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షనీయం అన్నారు.చంద్రబాబు ప్రకటనతో వేల ఎకరాల పేదల భూములు దోచుకున్న జగన్ ముఠా భయంతో వణుకుతోంద న్నారు.విలువైన ప్రభుత్వ భూములు,మఠం భూములు, దేవాలయాల భూములు కూడా కబ్జా చేయడం జగన్ రెడ్డి దోపిడీకి నిదర్శ నాలు అన్నారు.కొండల్ని కొల్లగొట్టి,సహజ వనరుల్ని దోచి పెట్టి జేబులు నింపుకున్న వైసీపీ నేతలందరి అక్రమాలను బయట పెట్టి తీరుతామని అన్నారు.ప్రజల ఆస్తుల్ని కాపాడే బాధ్యత ప్రభుత్వాల పై ఉందని,నష్టపోయిన ప్రతి ఒక్క బాధితుడు ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు.ప్రతి ఒక్క సామాన్యుడికి వారి ఆస్తిని కాపాడి అందించే బాధ్యత తాము తీసుకుంటామని ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద బాబు హామీ ఇచ్చారు.

# విద్యార్థులు ఏకలవ్యుడు ని ఆదర్శంగా తీసుకోవాలి

- టీడీపీ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం): ఏకలవ్య జయంతి పురస్కరించుకొని గుంటూరు నాజ్ సెంటర్ లోని ఏకలవ్య విగ్రహానికి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గుంటూరు నగర ప్రజలందకి తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. గురు భక్తి చాటే విషయంలో విద్యార్థులు ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గురు భక్తితో ఏకలవ్యుడు తన బోటనీ వెలును ఎలా అయితే ఇచ్చాడో అలానే విద్యను కానీ వృత్తిని కానీ నేర్పించే గురువుల పట్ల అంకిత భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ గారితో పాటు వార్డ్ కార్పొరేటర్ సమత, గుంటూరు ఏకలవ్య సంఘం నాయకులు, తూర్పు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ లిఫ్ ఇరిగేషన్ ద్వారా నీటి విడుదల

- రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం
- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో శ్రీ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రాఘవాపురం - కమ్మవారిపాలెం లో సాగు నీటిని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విడుదల చేశారు. శ్రీ సీతారామ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ వద్ద పూజలు నిర్వహించి రాఘవాపురం - కమ్మవారిపాలెం పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. జగన్ పాలనలో అసమర్ధ, అవినీతి, చేతగాని నాయకులు ఎత్తిపోతల పథకాలను నిర్లక్ష్యం చేశారని తంగిరాల సౌమ్య విమర్శించారు. ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేయటంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల పార్టీ నేతలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో రాష్ట్రంలో భూదందాలు, సహజవనరుల దోపిడీ

- జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్,అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయడం జరిగిందని, వైసీపీ పాలకులు ఏ విధంగా అక్రమాలు, దందాలు చేశారో, ఎంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేతపత్రాల ద్వారా బయటపెడుతున్నామని టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో దాదాపు 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు జరిగాయని, వాటి విలువ రూ.35,576 కోట్లు పైనే. ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాలు, ఇసుక దందాలో రూ.9,750 కోట్ల దోచుకున్నారని వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో నెం: 512ను రద్దు చేయడం జరిగిందని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసీపీ నేతలు రాష్ట్రంలో భూదోపిడీకి పాల్పడ్డారు. ప్రైవేటు వ్యక్తిని ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ గా నియమించి పేద ప్రజల భూములను కొట్టేయాలని పన్నాగం పన్నడం దారుణమని తెలిపారు. ఇంతటి ప్రమాదకరమైన చట్టాన్ని దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలు సైతం అమలు చేయలేదు, కానీ నల్ల చట్టంలోని లొసుగులను గ్రహించిన జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో 512ను జారీ చేసి అక్రమాలను సక్రమంగా మార్చే ఆయుధంగా నల్లచట్టాన్ని వాడుకొని, సొంతవారి కోసం రికార్డులు సృష్టించే ఎత్తుగడను జగన్ రెడ్డి పన్నారని దుయ్యబట్టారు. అలాగే గుజరాత్ రాష్ట్రంలో ఉన్నటువంటి ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ఇక్కడా తెచ్చి, కబ్జాదారులు భూమి యాజమానులని నిరూపించుకోవాల్సి వస్తుందని తెలిపారు.

## ఎస్సీ వసతి గృహాన్ని పరిశీలించిన బండారు శ్రావణిశ్రీ

- మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశం



శింగనమల (చైతన్యరథం): నియోజకవర్గంలోని పుట్లూరు మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ బుధవారం సందర్శించారు. వసతి గృహంలో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలు, పాడుపడిన భవనాలను ఆమె పరిశీలించి మండల విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వసతి గృహంలో ఏర్పాటు చేయాల్సిన సదుపాయాలపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. దాదాపు దశాబ్దకాలంపైగా ఇక్కడ వసతి గృహంతో పాటు ప్రభుత్వ కళాశాల నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పటికి సరైన మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమని, కళాశాల భవనాలు చాలావరకు దెబ్బతినడంతో పాటు పరిసరాలన్నీ పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో పరిసరాలన్నీ దుర్గంధ భరితంగా మారాయన్నారు. విద్యార్థులు కళాశాలకు చేరకునేందుకు అవసరమైన రోడ్డు, రవాణా సదుపాయాలపై దృష్టి సారించాలని, కళాశాల కాంపౌండ్ గోడ నిర్మాణం ఇతర సదుపాయాల ఏర్పాటుకు అవసరమైన నివేదికలు అందించాలని మండల విద్యాశాఖ అధికారికి ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఆదేశాలు జారీ చేశారు.

## బాధితులకు అండగా ఉంటాం

- అగ్ని ప్రమాద బాధితుడికి బివి జయనాగేశ్వరరెడ్డి ఆర్థిక సాయం



ఎమ్మిగనూరు (చైతన్యరథం): పట్టణంలోని 24వ వార్డుకు చెందిన నిరుపేద వడ్డే శ్రీనుకు చెందిన పూరిగుడిసెకు గత మంగళవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అగ్నికి వడ్డే శ్రీను గుడిసె పూర్తిగా దగ్ధం కావడంతో కట్టుబట్టలతో మిగిలాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి వెంటనే స్పందించి బాధిత కుటుంబ సభ్యులను ఆదుకోవాలని పట్టణంలోని 24వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు వేంకటేశ్వరరెడ్డిని ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడిన బివి జయనాగేశ్వరరెడ్డి ప్రమాద తీరును అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, పక్కా ఇంటి నిర్మాణానికి సహకరిస్తానని జయనాగేశ్వరరెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వడ్డే శ్రీను కుటుంబానికి 15 రోజులుకు సరిపడా నిత్యావసరల సరుకులతో పాటు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

# జగన్ అవినీతి భాగోతం బయటపెడుతున్నాం

- ఎంత దోచుకున్నారో వివరాలతో సహా శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నాం
- ఐదేళ్ల వైసీపీ పాలనలో 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు
- మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందని, కాబట్టే జగన్ పాలనలో జరిగిన అవినీతి భాగోతాలను వెలికి తీస్తూ వరసుగా శ్వేతప్రతాలు విడుదల చేస్తున్నామని విజయవాడ టీడీపీ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. వైసీపీ పాలకులు ఏ విధంగా అక్రమాలు, దందాలు చేశారో, ఏంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేతపత్రాల ద్వారా బయటపెడుతున్నామని తెలిపారు. ఈ మేరకు బుధవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... "ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో దాదాపు 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు జరిగాయి. వాటి విలువ రూ.35,576 కోట్లు పైనే. ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాలు, ఇసుక దందాలో రూ.9,750 కోట్ల దోచుకున్నారు.వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో: 512ను రద్దు చేయడం జరిగింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసీపీ నేతలు భూదోపిడీకి పాల్పడ్డారు. ప్రైవేటు వ్యక్తిని ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ గా నియమించి పేద ప్రజల భూములను కొట్టేయాలని పన్నాగం పన్నారు. ఇంతటి ప్రమాదకరమైన చట్టాన్ని దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలు సైతం అమలు చేయలేదు. కానీ నల్ల చట్టంలోని లొసుగులను గ్రహించిన జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో 512ను జారీ చేసి అక్రమాలను సక్రమంగా మార్చే ఆయుధంగా నల్లచట్టాన్ని వాడుకున్నారు. గుజరాత్ లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ఇక్కడా తెస్తాం. తాము భూమి యాజమానులని కబ్జా దారులే నిరూపించుకోవాలి. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైసీపీ నేతలు ముందే నిర్ణయించేవారు. అందుకు ముందే స్థలం కొని తిరిగి ప్రభుత్వానికి అధిక రేటుకు అమ్మేసేవారు. తక్కువ ధరకు రైతుల నుంచి భూములను కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ప్రభుత్వానికి ఇళ్ల స్థలాల కోసం అమ్మిన వైసీపీ నేతల భాగోతాల గురించి సాక్షాధారాలతో సహా శ్వేతపత్రంలో పొందుపరచడం జరిగింది. ఇళ్ల పట్టాల్లో వైసీపీ నేతలు ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. వీరి దగ్గర నుంచి ప్రతీ రూపాయి వసూలు చేసి ప్రజా ఖజానాకు జమకడుతాం. విశాఖలో రామానాయుడు స్టూడియో భూములు, వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములను, తిరుపతి, రేణుగుంటలోని మఠం భూములను, పుంగనూరులో 982 ఎకరాలను కూడా కొట్టేశారు.

దస్పల్లా భూములను కొట్టేసి ఇళ్లు కట్టారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్లల ఆస్తి కాజేసేందుకు యత్నించారు. వీటిపై విచారణ చేపట్టాం. 13,800 ఎకరాల అవ భూములను వైసీపీ నేతలకు ధారాదత్తం చేశారు." అని బొండా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఘంటా కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## జగన్‌పాలనలో భూదందాలు, సహజవనరుల దోపిడి

- నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



కొవ్వూరు (చైతన్యరథం): జగన్ ఐదేళ్ల పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయడం జరుగుతుందని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైసీపీ పాలకులు ఏ విధంగా అక్రమాలు, దందాలు చేశారో, ఏంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేతపత్రాలతో బయటపెడుతున్నామన్నారు. దాదాపు 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు జరిగాయి. వాటి విలువ రూ.35,576 కోట్లు పైనే. ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాలు, ఇసుక దందాలో రూ.9,750 కోట్ల దోచుకున్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో: 512ను రద్దు చేయడం జరిగిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసీపీ నేతలు భూదోపిడీకి పాల్పడ్డారు. ప్రైవేటు వ్యక్తిని ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ గా నియమించి పేద ప్రజల భూములను కొట్టేయాలని పన్నాగం పన్నారని ఆయన తెలియజేశారు. ఇళ్ల పట్టాల్లో వైసీపీ నేతలు ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. వీరి దగ్గర నుంచి ప్రతీ రూపాయి వసూలు చేసి ప్రజా ఖజానాకు జమచేస్తామన్నారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్లల ఆస్తి కాజేసేందుకు యత్నించారు. వీటిపై విచారణ చేపట్టాం. 13,800 ఎకరాల అవ భూములను వైసీపీ నేతలకు ధారాదత్తం చేశారు. తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నారు. అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకునేవారు. వాటిలో భవనాలు కట్టుకున్నారు. రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టి ప్రజా ధనాన్ని వృధా చేశారు. భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్లు ఖర్చు చేశారు. భూముల రీసర్వే పేరుతో పాస్ పుస్తకాలపై జగన్ చిత్రం ముద్రించుకున్నారన్నారు. వైసీపీ జిల్లా కార్యాలయాల కోసం రెండేసి ఎకరాలను నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ల లీజుకు ఇచ్చుకున్నారు. మొత్తం రూ.3 వందల కోట్ల విలువైన భూమిని కేటాయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదెళ్ల శ్రీరామ్, తాళ్లూరి ప్రసాద్, దొంగా రామకృష్ణ , ఈదుపుగంటి మురళీ, తాళ్లూరి శ్రీను , బొడ్డు కేశవ కుమార్ తదితర టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీ కెనాల్ కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

- శిల్పా వెంచర్లను తొలగిస్తామని వెల్లడి



ఆళ్ళగడ్డ (చైతన్యరథం): పట్టణంలోని శిల్పా వెంచర్ పక్కన ఉన్న సాగు నీటి కేసీ కెనాల్ కాలువను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ బుధవారం పరిశీలించారు. ఈ ఏడాది వర్షాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పంటలకు కూడా కాలువ నుండి నీరు విడుదల చేసే సమయం కావడంతో పంట పొలాలకు పారే కేసీ కెనాల్ సాగు నీటి కాలువ ను దౌర్జన్యంగా వైసీపీ నాయకులు వెంచర్ వేసి కాలువను పూడ్చి వేశారని ఈ సమస్యను పరిష్కరించాలని రైతులు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆమె బుధవారం కేసీ కెనాల్ ను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఆళ్ళగడ్డలో వేసిన శిల్పా వెంచర్ ద్వారా చేసిన దౌర్జన్యాలను, అరాచకాలను ఎన్నికల ముందు మీడియా ముఖంగా ఎండగట్టడం జరిగిందని, తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీ నాయకుల అరాచకాలకు బయటపెడుతుంటే తమపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నామని అవహేళన చేశారని అన్నారు. అక్రమంగా కాలువను పూడ్చిన ఈ శిల్పా వెంచర్‌కు సంబంధించిన నిజాలను బయట పెట్టేందుకే తాను ఈరోజు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నానని తెలిపారు. ఆళ్ళగడ్డ లో ఈ శిల్పా వెంచర్ వెలవడానికి సహకరించిన వ్యక్తుల్ని గాని , అధికారులనీ గానీ వదిలిపెట్టేది లేదని అఖిల ప్రియ స్పష్టం చేశారు. తప్పుడు పత్రాలతో వెంచెర్లు వేసిన వైసీపీ నాయకులకు తగిన బుద్ధి చెబుతామని, అనుమతులు లేని వెంచర్లను తొలగిస్తామని అన్నారు. అక్రమణలు తొలగించి కేసీ కెనాల్ కాలువను పునరుద్ధరించి ఆయకట్టు చివరి భూములకు నీరు అందిస్తామని భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు.

## ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన జగన్

- ఎమ్మెల్యే గణబాబు



విశాఖ పశ్చిమ (చైతన్యరథం): ఋషికొండలో 500 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి జగన్ రెడ్డి ప్యాలస్ నిర్మించుకున్నారని విశాఖ పశ్చిమ శాసనసభ్యులు గణబాబు మండిపడ్డారు. నియోజకవర్గ కార్యాలయం నందు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వ పాలనలో భారీ భూ దోపిడీ జరిగిందని గణబాబు ఆరోపించారు. రాష్ట్రంలో ఒక లక్ష 90వేలు కోట్లు భూ ఆక్రమాలు గత వైసీపీ ప్రభుత్వం చేసింది అని అన్నారు. భూ దోపిడీలు పై టీడీపీ కూటమి ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసింది గణబాబు తెలిపారు. ఋషికొండలో 500 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి జగన్ రెడ్డి ప్యాలస్ నిర్మించుకున్నారని.. రాష్ట్రంలో వారు చేసిన దోపిడీలపై శ్వేతపత్రం విడుదల చేసి తగిన చర్యలు మా కూటమి ప్రభుత్వం చేపడుతోంది అని గణబాబు తెలియజేశారు.

